# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 26 జూన్ 2024 పేజీలు 10


## హైదరాబాద్ సంస్కృతిని ప్రపంచానికి చాటేలా

# బోనాల ఉత్సవాలను నిర్వహించాలి





### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బోనాల పండుగను హైదరాబాద్ సంస్కృతిని చాటిచెప్పేలా ఘనంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర బి.సి.సంక్షేమ శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్కంపేట్‌లోని శ్రీ ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం బోనాల నిర్వహణకు రూ. 20కోట్ల

మిగతా 2లో

## ప్రజా సమస్యలపై అధికారులు

# వెంటనే స్పందించాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, ఆ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ లో బాలానగర్ లోని వార్డు కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, అధికారులతో కలసి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కాలనీ వాసులు ఫిర్యాదులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ ప్రతి కాలనిలో ముఖ్యంగా డ్రైనేజీ, వాటర్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీ, మంచి నీళ్లు, శానిటేషన్ సమస్యలను త్వరగా పూర్తీ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా ఇందిరానగర్ లోని అంబేద్కర్ భవనం త్వరగా పూర్తి చేసి ఈ నెల లోపే ప్రారంభోత్సవం చేయాలనీ అధికారులకు సూచించారు. ఇంద్రా నగర్ లోని ప్రతి ఒక్కరు ఉచిత మంచి నీటి కనెక్షన్ కు దరఖాస్తు పట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వాసులు, అధికారులు, నాయకులూ, కార్యకర్తలు పాల్గున్నారు.

## బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో

# మాజీ సీఎం కేసీఆర్ సమావేశం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫాం హౌస్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కేసీఆర్ సమావేశమై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారడంపై చర్చించారు. అలాగే బీఆర్‌ఎస్‌లో జరుగుతున్న తాజా పరిణామాలపై సమాలోచనలు చేశారు.కేసీఆర్ను కలిసిన వారిలో మాజీ మంత్రులు, హరీశ్రావు, ప్రశాంత్ రెడ్డిలతో పాటు ఎమ్మెల్యేలు వివేకానంద్, గోపీనాథ్, ప్రకాశ్ గౌడ్, మాధవరం కృాఎష్ణారావు, అరికెపూడి గాంధీ, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ షేరి సుభాశ్ రెడ్డిలతో పాటు మరికొంత మంది ఉన్నారు. వీరందరికీ మాజీ సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

## మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ఐదు

# మంత్రి పదవులు ఇవ్వాలి

- నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం కోటా ఇవ్వాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ఐదు మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో 50% కోటా ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీలకు జనాభా

మిగతా 2లో

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం పరిదిలో దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మంగళవారం కూకట్పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలో అంబీర్ చెరువు లోని (ప్రగతి నగర్ చెరువు లోని) కుకట్పల్లి జోన్ సీనియర్ ఎంటామాలజిస్ట్ సంధ్య సూచనలతో అంబీర్ చెరువులోని ఎంటమాలాజీ సూపర్వైజర్ డి. నరసింహులు, సిబ్బందితో కలసి మంగళవారం దోమల నివారణ చర్యలో భాగంగా దోమ పిల్లలను అంతం చేయడానికి ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్ వేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృాఎప్టిలో పెట్టుకొని ఎక్కడైతే ఎక్కువ రోజులు నీరు నిలువ ఉంటుందో అక్కడ దోమలు గుడ్లు పెట్టి దోమల ఉత్పత్తికి కారణం అవుతుందని, మురికిగా ఉన్న చెరువులను తనిఖీ చేసి అట్టి చెరువులలో ఎంఎల్ఓ ఆయిల్ కానీ, పనికిరాని ఇంజన్ ఆయిల్ కానీ, కిరోసిన్ కానీ, తీసుకొని, గోనె సంచులలో కానీ లేదా ఒక క్లాత్ తీసుకొని (రంపవు) చెక్క పొట్టు పోసి గుండ్రగా రబ్బర్ బాల్ లాగా తయారుచేసి వాటిని ఒక ప్లాస్టిక్ పెద్ద డబ్బాలో ఎంఎల్ఓ ఆయిల్ పోసి కొన్ని రోజులు నానబెట్టిన తర్వాత ఒక తాడు సాయంతో మురికిగా ఉన్న చెరువు లోకి ఆయిల్ బాల్స్ విడవాలన్నారు. అట్టి నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ ఒక లేయర్ లాగా ఫామ్ అయి, వెంటనే దోమ పిల్లలు (లార్వ లు) చనిపోవడం జరుగుతుందన్నారు. దీనిద్వారా దోమల నియంత్రణ జరుగుతున్నదని, ప్రతి ఒక్కరూ మన ఇంటి ఆవరణలో కానీ ఇంటి బయట గానీ ఎక్కువ రోజులు నీరు నిలువ లేకుండా చూసుకోవలన్నారు. ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ డ్రమ్ములు గాని, సిమెంటు గోళాలు గాని, నల్ల గుంతలు గాని, పూల కుండీలు గాని, టైర్లు గాని, సంపులు గాని, బిల్డింగ్ పైన ఉన్న ప్లాస్టిక్ సింటెక్స్లు గాని, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బాలు గాని, తాగి పడేసినా కొబ్బరి బొండాలు గాని, వారానికి ఒకసారి తనిఖీ చేసి ఎక్కువ రోజులు నిలువ ఉన్న నీటిని తీసివేయవలెనని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని మన ఆరోగ్యమే మనకు మహాభాగ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ కాటు ద్వారా డెంగ్యూ ఫీవర్, మలేరియా, చికెన్ గునియా, మెదడువాపు, బోధకాలు మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రతిరోజు ప్రతి ఇంటినీ తనిఖీ చేసే జిహెచ్ఎంసి ఎంటమాలాజీ ఎంఎల్ఓ ఆయిల్ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస కాలనీ ద నెక్స్ట అపార్ట్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి, ద నెక్స్ట అపార్ట్మెంట్ అసోసియేషన్ ట్రెజరర్ ధర్మారెడ్డి, బ్రహ్మయ్య, బాలాజీ రెసిడెన్స్ అపార్ట్మెంట్ గోపాల్ రాజు, అంబీర్ లేక్ వాకర్స్ తరఫున గరికపాటి సాంబశివరావు ఎంటమాలాజీ సిబ్బంది కే.మురళి, కే.కనకయ్య, కే.మధు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ఐదు మంత్రి పదవులు ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి :**ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని దేశవ్యాప్తంగా బహిరంగ సభలలో ప్రసంగిస్తుంటే ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బీసీలకు అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. గతంలో జరిగిన మంత్రివర్గ విస్తరణలో బీసీలకు కేవలం రెండు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. జనాభా దామాషా ప్రకారం మొత్తం 18 పదవుల్లో 9 మంత్రి పదవులు బీసీలకు రావాలని అన్నారు. రానున్న మంత్రివర్గ విస్తరణలో కనీసం ఐదు మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాచ్చి న్యాయం చేయాలన్నారు. గత మంత్రివర్గంలో కేవలం పద్మశాలీలు, గౌడలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించి మిగిలిన బలమైన గొల్ల కురుమ ,ముదిరాజులు, మున్నూరు కాపు, విశ్వబ్రాహ్మణ, రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర బలిజ కులాలకు ప్రాతినిధ్యం కల్పించలేదని గుర్తు చేశారు. కనుక రానున్న మంత్రివర్గ విస్తరణలో ఈ కులాలకు నుంచి ప్రాతినిధ్య మంత్రులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. గెలుపు గుర్రాల పేరిట గడిచిన ఎన్నికల్లో బీసీలకు కేవలం 22 టికెట్లు మాత్రమే కేటాయించి అన్యాయం చేసిన విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల్లో సైతం బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న బలమైన బీసీ నాయకులకు అవకాశాలు కల్పించాలని అన్నారు. గడిచిన ఏడు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభివృద్ధికి చిన్న పథకాన్ని కూడా ప్రవేశపెట్టలేదని ఆవేదన చెందారు. బీసీ కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటుతోపాటు పాలకమండలను సైతం ఏర్పాటు చేయాలని, ఈ ఏడాది కనీసం 100 బీసీ గురుకుల పాఠశాలలు, 50 ఇంజనీరింగ్ కళాశాలలు, రెండు యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ కల్పించాలని, బీసీ కులగణ ను ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే చేపట్టాలని, పంచాయతీరాజ్ రిజర్వేషన్లు జనాభా ప్రకారము పెంచి ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్పష్టం చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమాన్ని చేపడతామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో శీలం పల్లి రమేష్, నందగోపాల్, వేముల రామకృష్ణ, కోటేశ్వరి ,మేడి రాందేవ్, అమృత ,చిరంజీవి గౌడ్, ఆశిష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సంస్కృతిని ప్రపంచానికి చాటేలా బోనాల ఉత్సవాలను నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి :**నిధులను మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ముఖ్యమైన దేవాలయాల వారిగా సమావేశాలు కొనసాగుతుండడంతో,జూలై,8,9,10వ తేదిల్లో జరిగే బల్కంపేట శ్రీ ఏల్లమ్మ అమ్మవారి కళ్యాణం,బోనాల ఉత్సవాలపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జూలై,8,9,10వ తేదిల్లో జరిగే బల్కంపేట శ్రీఏల్లమ్మ అమ్మవారి దేవాలయంలో జరిగే అమ్మవారి కళ్యాణం,రథోత్సవం తదితర కార్యక్రమాలపై అధికారులు అప్రమత్తంగ ఉండాలని, భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈసారి మహాలక్ష్మి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఉండడంతో,గతంలోకంటే భక్తుల రద్దీ మరింత అధికంగా ఉంటున్నందున,అందుకు తగ్గట్లుగానే భారీగా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన చెప్పారు. గతంలో బారికేట్లు ఏత్తుగా ఉండడంవల్ల భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగినట్లు,ఈసారి బారికెట్ల ఏత్తును కాస్త తగ్గించి పకడ్బందిగా తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆర్. అండ్ బి. అధికారులను సూచించారు. ఏమర్జెన్సీ ఏగ్జిట్ గేట్లు,క్యూలైన్లలో భక్తులకు కొంత స్థలం ఖాళీగా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయడంతోపాటు వారికి తాగు నీటికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా నిరంతరం అందేవిధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు.

గత ఏడాది బోనాల సమయంలో వి.వి.ఐ.పి. పాసులు అధికంగా ఇవ్వడంవల్ల భక్తులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయని పోలీసులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా,అందుకు మంత్రి వెంటనే స్పందించి, ఈసారి దేవాలయాల్లో వి.వి.ఐ.పి. పాసులు తగ్గేలా తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని, మహిళా భక్తులకుకూడా ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకంగా షీ టీమ్స్ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. గుడికి చుట్టు ప్రక్కల ఉన్న రోడ్లలో ట్రాఫిక్ డైవర్షన్ చేసుకునేలా ట్రాఫిక్ పోలీసులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.నిరంతరం విద్యుత్ సరఫరా ఉండడంతోపాటు ప్రత్యేకంగా జనరేటర్లు,మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు,ప్రత్యేక ఏలక్ట్రిక్ ఉద్యోగులు నిరంతరం అందుబాటులో ఉండేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ టాయిలెట్స్,ఏప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని,బ్లీచింగ్ ద్వారా క్లోరినేషన్ చేయాలని,బల్దియా నిరంతరం శానిటేషన్ బృందాలను పర్యవేక్షించాలని,20 వాటర్ ట్యాంకర్లు అదనంగా అందుబాటులో ఉంచాలన్నారు. జూలై,8,9,10వ తేదిల్లో బల్కంపేట ప్రాంతంలో నిరంతరం నీరు అందేలా వాటర్వర్క్స అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కళ్యాణం తర్వాత రథోత్సవం సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయ ప్రాంతంలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి,చిన్న అంబులెన్స్లు అందుబాటులో ఉంచాలని,ప్రత్యేకంగా అందులో సి.పి.ఆర్. బృందాలకు తగిన శిక్షణ ఇచ్చి అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్లుకూడ ఏర్పాటు చేయాలని,టూ వీలర్ ఫైర్ వెహికల్ శిక్షణ పొందిన ఫైర్ సిబ్బంది ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేయాలని,తెలంగాణ ఆర్టీసీ బోనాల జాతరకి ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ను ఏర్పాటు చేస్తుందన్నారు. ఉత్సవాలకు భక్తులు అధికంగా వస్తున్నందున ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. బస్ స్టేషన్వద్ద ఈవ్ టీజింగ్కి ఏలాంటి తావు లేకుండా మహిళా పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలన,ఉత్సవాల సందర్భంగా 500 మంది ప్రత్యేక కళాకారులచే వివిధ ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు.

భక్తులకు తగిన సమాచారం అందించడానికి ఎల్.ఈ.డి. స్క్రీన్లు సుమారు కిలో మీటర్ల దూరంవరకు వినిపించేవిధంగా మైక్ సిస్టంను ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక దేవాలయ కమటీల ప్రతినిధులు పలు సమస్యలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా,ఉత్సవాల సందర్భంగా డి.జె.కి అనుమతి ఇవ్వవద్దని కోరగా,పోలీసులు బల్కంపేట ఉత్సవాలకు డి.జె.కి అనుమతి ఇవ్వడంలేదని పోలీసు అధికారులు తెలిపారు. ఆషాడ మాసం బోనాల ఉత్సవాన సందర్భంగా భక్తుల సహకారంకూడా ఎంతో అవసరమని,ఒక్కో దేవాలయంలో ఒక్కోసారి ఉత్సవాలు జరుగుతున్నందున అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. అమ్మవారి ఉత్సవాలు విజయవంతంగా జరిగేవిధంగా అమ్మవారి ఆశీర్వాదం ఇవ్వాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అమ్మవారి బోనాల పోస్టర్ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో బల్దియా మేయర్ గద్వాల విజయలక్ష్మి,దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్,కమీషనర్ హన్మంత్రావు,వెస్ట్ జోన్ డి.సి.పి. విజయ్కుమార్,ట్రాఫిక్ డి.సి.పి. రాహుల్ హెగ్డే,జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి,సనత్నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జీ కోటా నీలిమ,స్థానిక కార్పొరేటర్ సరళా,బల్దియా,పోలీస్,జలమండలి,విద్యుత్,ఆర్.అండ్ బి. ఇతర ముఖ్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ క్రిష్ణాలో సూత్ర ఎగ్జిబిషన్ షురూ !




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఆధునిక..సంప్రదాయ మేళవింపు కలగలిపిన సూత్ర ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను నగర సోషలైట్ బినా మెహతా బంజారాహిల్స్ లోని తాజ్ క్రిష్ణాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం లోని అనేక నగరాల మహిళా వ్యాపారవేత్తలు, డిజైనర్ల లను ఒకే వేదికలో తమ వేలాది రకాల ఉత్పత్తులు ఏర్పాటు చేయడం అభినందనీయమని బినా అన్నారు.అత్యుత్తమ, ప్రస్తుత ఫ్యాషన్ ట్రెండుకు అనుగుణమైన తాజా సేకరణలతో భారతీయ దుస్తులు, డిజైనర్ , వెస్ట్రన్ వేర్ మరియు ఇండియన్ అప్పారెల్, హ్యాండ్లూమ్స్, కాస్ట్యూమ్ డిజైనర్ జ్యువెలరీ తో పాటు గృాఎహోపకరణాలు, పాదరక్షలు వంటి వేలాది రకాల ఉత్పత్తులు ఒకే వేదిక లో మూడు రోజుల పాటు ఏర్పాటు చేశామని, హైదరాబాదుకు వెచ్చని షాపింగ్ కేళిని తీసుకొచ్చిందని సూత్ర నిర్వాహకులు తెలిపారు.ఈ నెల 27 వ తేది వరకు ప్రదర్శన కొనసాగుతుందని, ప్రదర్శనలో 70 స్టాల్లు లో లెహంగాస్, డీసీనేర్ శారీస్, జ్యువలరీ వంటి 25 వేలకు పైగా ఉత్పత్తులను అందుబాటులో ఉంచామని నిర్వాహకురలు ఉమేష్ మాధ్యం తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; హైదరాబాద్ జూబ్లీహిల్స్లో భారీ అగ్ని ప్రమాదం జరి గింది. రోడ్ నంబర్ 82లోని ఓ బహుళ అంతస్తు భవ నంలో మంగళవారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. జర్నలిస్టు కాలనీ బస్టాప్ ఎదురుగా ఉన్న బహుళ అంతస్తుల భవనంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో.. స్థానికులు, వాహనదారులు భయాందోళనకు గుర య్యారు. అయితే.. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరగడం తో.. పార్కింగ్ ఏరియాలో మంటలు చెలరేగాయి. మంటలను చూసిన సాఫ్ట్ వేర్ కంపెనీ ఉద్యోగులు వెంటనే బయటకు పరుగులు తీశారు. కాగా.. ఈ ప్రమాదంపై వెంట నే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపు చేశారు. అయితే.. ఇంకా భవనం లోపల, పార్కింగ్, స్టోర్ రూం నుండి పొగలు వస్తున్నాయి. దీంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదువు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు.. నిబంధనలకు విరుద్ధంగా భవనం ఓనర్స్ పార్కింగ్ను.. స్టోర్ రూమ్గా వాడుతున్నారు. అందువల్ల నే మంటలు చెలరేగాయని అగ్నిమాపక శాఖ అధికా రులు చెబుతున్నారు. మొత్తానికి మంటలు పూర్తిగా అదువులోకి వచ్చాయి ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని అధికారులు వెల్లడించారు. సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు రెండు అగ్నిమాపక దళం వాహనాలు మంటలను అదుపు లోకి తెచ్చాయి..కానీ దట్టమైన పొగ వ్యాప్తి చెంది రాకపోకల కు తీవ్ర అంతరాయం ఏర్పడింది... ట్రాఫిక్ అంతరాయం ను తొలగించేందుకు గాను ట్రాఫిక్ పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుంది అని ప్రాథమికంగా తెలుస్తోందని స్థానికులు చెబుతున్నారు

## రేపటి మైదానం ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :ప్రముఖ కవి డాక్టర్.ఎ న్. గోపి రాసిన.రేపటి మైదానం కవిత్వం ఆవిష్కరణ సభ తెలుగు యూనివర్సిటీ లో జరిగింది.సాహితీవేత్త డాక్టర్. కే. శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. డాక్టర్ రాచ పాలెం చంద్ర శేఖర్ రెడ్డి కు పుస్తకాన్ని అంకితం చేశారు.

# సాహెబ్‌నగర్‌లో మాయమైన రాచకాలువ

**● సౌభాగ్యనగర్‌లో రాచకాలువను పరిశీలించిన అధికారులు ● మాయమైన రాచకాలువ స్థానంలో రహదారి, నిర్మాణాలు ● సర్వే చేసి మార్కు చేశామన్న అధికారులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్ పరిదిలోని సర్వేనెంబర్ 125లో గల రాచకాలువను మంగళవారం అధికారులు పరిశీలించారు. రాచకాలువ గల ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కాలనీల వాసుల ఫిర్యాదు మేరకు మండల తాహశీల్దార్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యటించి కాలును పరిశీలించారు. కాలువ ప్రాంతంలో సాగిన నిర్మాణంలోని కొంత భాగం ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వస్తుందని అంతకు గాను మార్కింగ్ కూడా చేసినట్లు సందర్భంగా ఎమ్మార్వోతెలిపారు. ఈ సందర్భంగా తాము నిర్వహించిన ఆధారంగా రిపోర్ట్‌ను ఇరిగేషన్ అదికారులకు పంపిస్తామని ఎమ్మార్వో తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, కాలువలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. అయితే కాలువలో ఉన్న నిర్మాణాలకు జిహెచ్ఎమ్‌సి అనుమతులు ఎలా ఇచ్చిందనే విషయంపై కాలనీ వాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుంచి కాలనీ లే అవుట్ కాలువ ప్రాంతంలో నిర్మాణం జరిగే ప్లాట్లకు సంబంధం లేదని, రాచకాలువను ఆక్రమించి నిర్మిస్తున్నారని కాలనీ వాసులు ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ అధికారుల, ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు పలుమార్లు వచ్చి పరిశీలించారే తప్ప నియంత్రించ లేక పోయారని కాలనీ వాసులు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల సమన్వయం లోపంతో రాచకాలువ మాయమైందని కాలనీ వాసులు కబ్జాకు గురయిందని కాలనీ వాసులు, రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి ఏండ్ల నాటి రాచకాలువను పునరుద్దరించాలని కోరుతున్నారు.

# వారాహీ దేవి నవరాత్రులు జులై 6 నుండి 14 వరకు

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ఆర్కే వురం లోని కుర్తాల పీఠం వారాహి సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయములో శ్రీ వారాహి దేవి నవరాత్రులు జులై 6 నుండి 14 వరకు జరుగును. నవరాత్రుల కరపత్రమును ఈరోజు దేవాలయములో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ నవరాత్రులలో ప్రతిరోజు ఉ..6.30..విశేష అభిషేకము, ఉ.10.30 మహిళలచే కుంకుమార్చన, సా.6.00... రోజు ఒక పారాయణము. లలితా, విష్ణు, సౌందర్య లహరి, హనుమాన్ చాలీసా పారాయణము. రా.7.30.. మహా నక్షత్ర హారతులు. జూలై 10 సా.6.00 లకు.. లక్ష బిల్వార్చన, జూలై 12 సా.6.00 లకు.. లక్ష వుష్పార్చన జరుగుతాయని తెలిపారు. వివరములకు సెల్ 8977788066 లో సంప్రదించాలని కోరారు.



కార్యక్రమములు విట్టల్ శర్మ, సాయి కుమార్ శర్మ , అరుణ , హేమ , విజయలక్ష్మి, సుగుణ, భవాని, అవనిక తదితరులు పాల్గొన్నారు

# కళింగలో హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత ప్రదర్శన ప్రారంభించిన నటి తాక్షి చిత్గోపాకర్!



సోమాజిగూడ /మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన టాలీవుడ్ వర్ధమాన నటి తాక్షి చిత్గోపాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని తాక్షి చిత్గోపాకర్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 30 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బ్రాండాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులొ ఉంచారని వివరించారు.



ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్లో ఐటీ మినిస్టర్ నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న తర్వాత కలిసి శుభాకాంక్షలు తెలిపి, తెలంగాణ రాష్ట్రం లో టిఎన్టియుసి ఆద్వర్యం లో పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి చేస్తున్న విధానం తెలిపిన తెలంగాణ రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్ రావు. జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# కుమారుడి ఇంటికి వెళ్లిన తండ్రి అదృశ్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తన విలువైన వస్తువులు తెచ్చేందుకు కుమారుడి ఇంటికి వెళ్ళిన తండ్రి అదృశ్యమైన ఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. అడ్మిన్ ఎస్ఐ నరేష్ కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... బజరంగ్ ప్రసాద్ ( 75) అనబడే వ్యక్తి బర్కత్పురాలోని తన కూతురు అన్నా జైన్ వద్ద గత 20 రోజులుగా ఉంటున్నాడు. గత సోమవారం రోజున రాజేందనగర్ లోని అత్తాపూర్ లో ఉంటున్న కుమారుడు సురేష్ అగర్వాల్ ఇంటికి తన వస్తువులను తెచ్చుకునేందుకు వెళ్లాడు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న తను వెళ్లిన రోజు నుంచి తిరిగి కూతురు ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుమార్తె మంగళవారం మధ్యాహ్న సమయంలో తన తండ్రిని వెతికి పెట్టాలంటూ స్టేషన్లో రాతపూర్వక కంప్లైంట్ చేసిందని తెలిపారు. ఈ ఘటనపై తాము స్పందించి బజరంగ్ ప్రసాద్ ఆచూకీ తెలుసుకునేందుకు ఇన్వెస్టిగేషన్ ని ప్రారంభించామని తెలిపారు.

### హైదరాబాద్‌లో తొలిసారిగా ఇండో-ఉజ్బెక్ ఫార్మా బిజినెస్ ఫోరం

# వాణిజ్యం, పెట్టుబడులకు సరికొత్త దారులు

### పలు ఎంఓయూలపై సంతకాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్, ఉజ్బెకిస్థాన్ దేశాల మధ్య ఫార్మా రంగంలో వాణిజ్యం, పెట్టుబడుల అవకాశాలను మరింత పెంచేందుకు ఇండో–ఉజ్బెకిస్థాన్ ఫార్మా బిజినెస్ ఫోరం హైరాబాద్ లో విజయవంతంగా జరిగింది. న్యూఢిల్లీ లోని ఉజ్బెకిస్థాన్ రాయబార కార్యాలయం, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ,నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ లిమిటెడ్ సంయుక్తంగా మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. దీనికి రెండు దేశాల నుంచి ఉన్నత స్థాయి అధికారులతో పాటు పరిశ్రమ దిగ్గజాలు కూడా హాజరయ్యారు. ఈ ఫోరమ్ లో భారతదేశంలోని ఉజ్బెకిస్థాన్ రిపబ్లిక్ రాయబారి సర్డోర్ ఎం. రుస్తంబయెవ్తో సహా విశిష్ట భాగస్వాములు పాల్గొన్నారు; నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దివ్య రాజ్, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ అబ్దుల్లా అజిజోవ్, ఉజ్బెకిస్థాన్ రాయబార కార్యాలయానికి చెందిన నివుణులు, దౌత్యవేత్తలు , హెటిరో ల్యాబ్స్, భారత్ బయోటెక్ వంటి భారత ఫార్మా కంపెనీలతో పాటు ఇతర ప్రఖ్యాత సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించే దిశగా కీలక అడుగుగా పలు ఎంఓయూలపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాలు భారత్, ఉజ్బెక్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చే జాయింట్ వెంచర్లు, పరిశోధన సహకారాలు, సాంకేతికత బదిలీలకు మార్గం సుగమం చేస్తాయి. దాంతో పాటు..పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కూడా జరిగాయి. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడానికి, పరస్పర వృద్ధిని ప్రోత్సహించడానికి బలమైన నిబద్ధతకు ఇది నిదర్శనం. భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణం సుమారు 800 మిలియన్ డాలర్లు. భారత్ నుంచి ప్రధానంగా ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ఉజ్బెకిస్థాన్ వైపు భారతీయ ఫార్మసీ, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఫోరం నొక్కిచెప్పింది. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక కోణాలతో కూడిన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే కీలక రంగాలుగా వైద్యపరిశ్రమ, వైద్య విద్యను హైలైట్ చేశారు. భారతదేశంతో బలమైన ద్వైపాక్షిక సంబంధాలతో మధ్య ఆసియాలో ప్రధాన కేంద్రంగా ఉన్న ఉజ్బెకిస్థాన్ సిల్క్ రోడ్డు ద్వారా చారిత్రక సంబంధాలను పంచుకుంటుంది. ఈ రెండు దేశాల మధ్య 2వేల సంవత్సరాలకు పైగా ద్వైపాక్షిక సంబంధాలు బలంగా ఉన్నాయి. ఉజ్బెకిస్థాన్ ఎప్పటినుంచో భారతీయ ఫార్మా కంపెనీలు, విశ్వవిద్యాలయాలు,ఆసుపత్రులను స్వాగతించింది.ఈ పరిణామం టూరిజం, మెడికల్ టూరిజం,మెడికల్ ఎడ్యుకేషన్ వంటి రంగాలకు ఊతమిచ్చింది.ఇండిగో, ఉజ్బెక్ ఎయిర్వేస్ ద్వార భారతదేశం, ఉజ్బెకిస్థాన్ మధ్య రోజువారీ విమానాలు ఈ సంబంధాలను సులభతరం చేస్తున్నాయి. రెండు దేశాల్లో ఉన్న నియంత్రణలు, మార్కెట్ అందుబాటు, నాణ్యాతా ప్రమాణాల్లాంటి కీలక అంశాల ఆధారంగానే వాణిజ్యం, పెట్టుబడులు సాకారం అవుతాయి. ఈ అంశాలపై లోతైన చర్చలకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదిక ను అందించింది. మందుల అభివృద్ధి, తయారీలో సహకారాన్ని మరిం త పెంచుకోవాల్సిన అవసరాన్ని ఇందులో పాల్గొన్న ప్రముఖులు ప్రధానంగా ప్రస్తావించారు. దీనివల్ల రెండు దేశాల్లో మరింత భరించగల, అందుబాటులో ఉండే వైద్య సదుపాయాలు రెండు దేశాలకు అందుబాటులోకి వస్తాయి. ఫార్మాస్యూటికల్ రంగంలో సహకారం, ఆవిష్కరణలను పెంపొందించడంలో ఫోరం ప్రాముఖ్యతను డాక్టర్ దివ్య రాజ్ నొక్కి చెప్పారు. సర్డోర్ ఎం. రుస్తంబయెవ్, అబ్దుల్లా అజిజోవ్ ఇండో–ఉజ్బెక్ ఫార్మాస్యూటికల్ సహకారం భవిష్యత్తు గురించి ఆశాభావం వ్యక్తం చేస్తూ, పాల్గొన్న వారందరి కృషిని, సహకారాన్ని ప్రశంసించారు.ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి, సహకారానికి కొత్త మార్గాలను అన్వేషించాలన్న నిబద్ధతతో ఈ సదస్సు ముగిసింది. ఈ కార్యక్రమం సానుకూల ఫలితాలు భారతదేశం, ఉజ్బెకిస్థాన్ రెండింటి పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూరుస్తాయని, వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయని, సంపన్న భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తాయని భావిస్తున్నారు. ఈ కార్యక్రంలో ఇంకా ఉజ్బెకిస్థాన్ ఎంబసీ నుంచి రాయబారులు ఎస్.సుయరొవ్, కె.సమియెవ్, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ అబ్దుల్లా అజిజొవ్, ఎస్. ఒబ్లొయెరొవ్, ఎస్.ఇషంఖనొవ్, నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ దివ్యారాజ్, బీవీకే రాజ్, వెలుగుబంట్ల శ్రీరోహిత్, బుఖారా ప్రాంతీయ ప్రభుత్వాధినేత ముహమ్మద్జన్ రేఖొనొవ్, జె. యుల్డొషెవ్, భారతీయ ఫార్మా కంపెనీలైన హెటెరో ల్యాబ్స్, భారత్ బయోటెక్, ఇతర ప్రధాన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న బిర్లా ఓపస్ ఇంటరాక్టివ్ ఎక్స్‌పో

**బిర్లా ఓపస్ ఉత్పత్తి శ్రేణి ప్రత్యేక లక్షణాలను తెలుసుకునేందుకు వాణిజ్య సముదాయానికి చెందిన ప్రతినిధులకు ప్రత్యేక యాక్సెస్!**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఫిబ్రవరి 2024లో, ఆదిత్య బిర్లా గ్రూప్ 'బిర్లా ఓపస్' విడుదలతో పెయింట్ పరిశ్రమలోకి గణనీయమైన ముందడు గు వేసింది. బిర్లా ఓపస్ 2,300 పైగా లేతరంగు ఎంపికలతో నీటి ఆధారిత పెయింట్‌లు,ఎనామెల్స్ ,వుడ్ ఫినిషింగ్‌లు,వాల్‌పేపర్‌లతో సహా 145 ఉత్పత్తులను,1,200 ఎస్‌కేయుల అందిస్తూ భారతదేశంలోని ప్రముఖ పెయింట్ బ్రాండ్‌లలో ఒకటిగా అవతరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. దేశవ్యాప్తంగా కీలక మార్కెట్‌లలో విజయవంతమైన ఎక్స్‌పోలను అనుసరించి, బిర్లా ఓపస్ దేశవ్యాప్తంగా తన వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు 180కి పైగా ప్రాంతాల కు దీన్ని మరింత విస్తరిస్తోంది.దీనితో, బిర్లా ఓపస్ ఎక్స్‌పో మ్యాప్‌కు తదుపరి స్టాప్ 24,25 జూన్ న తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రక నగరం హైదరాబాద్ కు చేరుతోంది.వ్యాపార భాగస్వాములు ముఖ్యంగా డీలర్లు, పెయింటర్లు, కాంట్రాక్టర్లు,ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్‌లతో సంబంధాలను పెంపొందించుకోవడం, బలోపేతం చేసుకోవడమే నిర్వహిస్తున్న ఈ ఎక్స్‌పోలో బిర్లా ఓపస్ ఉత్పత్తుల శ్రేణిని, ఉత్పత్తి యూఎస్‌పీ లను ప్రదర్శించేందుకు వ్యాపార భాగస్వాము లకు వచ్చి ఉన్నతమైన ఉత్పత్తిని పరిశీలించి నాణ్యత పరిధి ని తెలుసుకునేందుకు ఒక వేదికను అందించేలా రూపొందించారు.జేఆర్‌సీ కన్వెన్షన్స్,ట్రేడ్ ఫెయిర్స్, సర్వే నెం.4, విస్పర్ వ్యాలీ పక్కన, జూబ్లీ హిల్స్, నార్నే రోడ్, ఫిల్మ్ నగర్, హైదరాబాద్ ,తెలంగాణ లో జూన్ 24,25,మంగళవార బిర్లా ఓపస్ఎక్స్‌పో జరిగింది. బిర్లా ఓపస్ సీఈఓ రక్షిత్ హర్‌గేవ్ మాట్లాడుతూ,"మేము175 పైగా ప్రదేశాలలో ఎక్స్‌పోల నిర్వహణతో భారతదేశం లోని ప్రతి ప్రాంతానికి చేరుకునేందుకు కట్టుబడి ఉన్నాము. వ్యాపార భాగస్వాములు అంటే డీలర్లు, పెయింటర్లు, కాంట్రాక్టర్లు,ఆర్కిటెక్ట్‌లు ఇంటీరియర్ డిజైనర్లను స్వాగతిస్తున్నాము. బిర్లా ఓపస్ హౌస్ ఆఫ్ పెయింట్స్ పూర్తి స్థాయి ఉత్పత్తులకు సంబంధించిన సమగ్ర స్థాయి వివరాలు తెలియజేసేందుకు మా వాణిజ్య భాగస్వాములతో లోతైన దీర్ఘకాల సంబంధాలను ఏర్పరచుకోవడం లో మాకు సహాయపడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.



## యువతలో నైపుణ్యం లక్ష్యంగా నోయిడాలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్: నోయిడా స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎన్ఎస్ఈజెడ్) సహకారంతో క్యాప్‌జెమినీ, ఉత్తరప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స ఇన్ స్కిల్లింగ్‌ను ప్రారంభించారు. అత్యాధునిక సెంటర్‌లో తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కౌన్సెలింగ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు కోడింగ్, టింకరింగ్, రోబోటిక్స్ సౌకర్యాలతో కూడిన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ (ఎస్టీఈఎం) ల్యాబ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. విద్యార్థులకు అనుకూల అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం. ఇది నిరుద్యోగులు, బలహీన యువకులను చేరుకోవడం ద్వారా భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడంలో సహాయపడటం, జెనరేటివ్ ఏఐ, రోబోటిక్స్, ఫిన్‌టెక్ వంటి కొత్త సాంకేతికతలలో అధునాతన శిక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. దేశం డిజిటల్ ఇన్‌క్లూజన్ విజన్‌తో అనుసంధానించబడిధని తెలిపారు. సాంకేతిక ద్వారా రూపొందించబడిన కొత్త ప్రపంచంలో అవకాశాలను స్వీకరించడానికి భారతదేశ యువకులను సిద్ధం చేస్తుందన్నారు. ఈ కేంద్రం 360 డిగ్రీల విధానాన్ని అవలంబిస్తుందన్నారు. కెరీర్ ప్రయాణంలో వ్యక్తులకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. ఇది క్యాప్‌జెమిని సర్టిఫికేషన్, మెరుగైన ఎక్స్‌పోజర్ కోసం లైవ్ ఇండస్ట్రీ ప్రాజెక్ట్‌లతో మరింత అనుబంధించబడిందని తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులను ప్రముఖ రిక్రూటర్‌లతో ఉంచడం, ఆకాంక్షాత్మక ఉద్యోగాలలో స్థిరమైన కెరీర్‌లను ప్రారంభించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఇది వ్యవస్థాపకత మద్దతు కోసం ఒక వేదికగా కూడా పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు, యువత ఆలోచనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్యాప్‌జెమినీ, ఎన్ఎస్ఈజెడ్ మధ్య ఈ సహకారం ఎస్ఏపీ, నాస్కామ్ ఫౌండేషన్, ఎస్ ఫౌండేషన్, ఎఆర్ఎఫ్ ఫౌండేషన్, ఆధార్, ఎడుబ్రిడ్జ్, ది ఇన్నోవేషన్ స్టోరీతో సహా అనేక ఇతర భాగస్వాముల సహకారంతో మరింత బలపడిందని తెలిపారు.

## చార్మినార్ మండల పరిధిలో బోనాల పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : తహసీల్దార్ కె. నిహారిక

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చార్మినార్ మండల పరిధిలో జూలై, నెల 7వ తేదినుంచి ప్రారంభం అయ్యే బోనాల పండుగ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకుని మతసామరస్యాన్ని చాటిచెప్పాలని చార్మినార్ మండల తహసిల్దార్ కె. నిహారిక కోరారు. సోమవారం మండల కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతోకల్సి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సమీక్షా సమావేశంలో సమావేశంలో ప్రధానంగా విద్యుత్ సరఫరా,వీధి దీపాలు నిర్వహణ,ఇంజినీరింగ్ పనులు,సివరేజీ, సానిటేషన్, డెబ్రీస్,ట్రీ కట్టింగ్,వర్షపు నీరు,ప్యాచ్ వర్క్స్,భద్రత ప్రమాణాలు,ట్రాఫిక్ సమస్యలు వంటి సమస్యలపై ప్రధానంగా సంబంధిత అధికారులతో చర్చించారు.



# అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణానికి ఏర్పాట్లు



- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడి
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు
- అధికారులు సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూం ద్వారా నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్ మెజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టింది. ఇప్పటికే దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇక ముఖ్యమైన దేవాలయాల వారీగా సమావేశాలు కొనసాగుతుండడంతో జూలై 8,9,10 వ తేదీల్లో జరిగే బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం ,ఉత్సవాల పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది! మినిస్టర్ పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

**-సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :విద్యాశాఖ తక్షణమే మంత్రిని నియమించాలని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రైవేట్ రంగాన్ని కట్టడి చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విద్యా దీక్ష కార్యక్రమం జరిగింది .మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగిన విద్యా దీక్షను సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో 30% బడ్జెట్ విద్యారంగానికి కేటాయించాలని ఆయన కోరారు . గురుకుల విద్య సంస్థల ఇంటిగ్రేటెడ్ పద్దతిని పైలెట్ ప్రాజెక్టుగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్య ను తక్షణమే కట్టడి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ డెమొక్రటిక్ జెఎసి చైర్మన్ కోల జనార్దన్ మాట్లాడుతూ ..విద్య రంగంలో కామన్ విద్య విధానాన్ని అమలు చేయాలని కోరారు. సోషల్ జస్టిస్ ఫోరమ్ చైర్మన్ ప్రొ. ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ తక్షణమే విద్య వ్యవస్థ లో ఖాళీ లను భర్తీ చేయాలని కోరారు. ఈ విద్య దీక్ష కు మద్దతు గా పలువురు సామాజిక వేత్తలు, పలు రాజకీయ పార్టీల నేతలు వచ్చి సంఘీభావం పలికారు బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్, వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పాండురంగ చారీ తెలంగాణ రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు నక్క యాదీశ్వర్, ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ తెలంగాణ అధ్యక్షులు అశోక్ శాక్య , కార్పొరేట్ నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాస్ ,బిసి రాష్ట్ర నాయకురాలు కరుణ శ్రీ,బిసి రాష్ట్ర నాయకులు దుర్గయ్య గౌడ్ , ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జెల్ల వెంకటేష్ ,సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కే వి గౌడ్ , పార్టీ అధికార ప్రతినిధి చెన్న శ్రీకాంత్, విద్యార్థి విభాగం అధ్యక్షులు పంచిక అశోక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ బస్తీలో పర్యటించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మంగళవారం జలమండలి అధికారులతో కలిసి పైప్లైన్ బస్తీలో పర్యటించారు. హిమాయత్ నగర్ డివిజన్ పైప్లైన్ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న తాగునీటి పైపులైన్ పనులను పరిశీలించారు. పనులు ఆపివేయడాన్ని కార్పొరేటర్ తప్పుపట్టారు. జలమండలి డిజిఎం సన్యాసిరావు, మేనేజర్ మహేందర్ రెడ్డిలతో జరుగుతున్న పనులపై చర్చించారు. పైపులైను ఏర్పాటు బస్తీ అంతటా బస్తీ వాసుల డిమాండ్ మేరకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరగా పనులను పూర్తి చేసి బస్తీ వాసులకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామన్ గౌడ్, మహేష్, శంకర్ , బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 రాష్ట్ర అధ్యక్షులు పాల్వ శ్రీనివాస్ నాయి గారి జన్మదినోత్సవం పురస్కరించుకున్న సందర్భంగా వారికి ఘనంగా అడ్వైజర్ రామకృష్ణ గారు మరియు ఆర్గనైజింగ్సెక్రెటరీ రమేష్ కోడి చెర్ల అదేవిధంగా సంగారెడ్డి ప్రెసిడెంట్ మామిళ్ళ నాగభూషణం గారు వైస్ ప్రెసిడెంట్ వీరన్న గారు క్యాషియర్ సత్తయ్య గారు సన్మానించడం జరి గింది. ఇందులోపాల్గొన్నవారు ఇంద్రనగర్ వైస్ ప్రెసిడెంట్ సింగిడాల రూ పేష్ గారు పుస్తకాల సురేష్ గారు పాల్గొనడం జరిగింది.అంబర్పేట్ మేజర్ న్యూస్ :

# కళా సేవా రంగాల్లో సారిపల్లి కొండల్ రావు కృషి గొప్పది



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ప్రముఖ పారిశ్రామిక వేత్తసారిపల్లి కొండలరావు పార్వతీపురం నుంచి ఉనికి చాటటానికి భాగ్యనగరం చేరుకున్న కార్య సాధకుడు , శిబికి చెలికాడు , కర్ణుడికి చేబదులివ్వ గలిగినవాడు , సారిపల్లి వంశాంబుధి సార్వభౌముడు దయాగుణ సంపన్నుడు లామ్ కో గ్రూప్ సంస్థల అధిపతి తెలుగు రాష్ట్రాలలో కల్చరల్ సంస్థల దళపతి సారిపల్లి.

**'అందమె ఆనందం ....... ఆనందమె జీవిత మకరందం .....** ' ఈ జీవన సత్యాన్ని తమ జీవితాలకు అన్వయించుకొని ఆనందంగా మనుగడ సాగించే ఉన్నతమైన వ్యక్తుల్ని మనం అరుదుగా చూస్తుంటాం. ఐతే కొందరికి వడ్డించిన విస్తరిగాను మరికొందరికి వడిదుడుకుల ప్రయాణంగాను .. ఇంకొందరికి సుఖదుఃఖాల జీవన సమరంగాను తన అనుభవాల్ని పంచుతుంది . వీటన్నింటికి భిన్నంగా తరతరాల నుండి కొనసాగుతున్న తన తాత , తండ్రుల ఉన్నత ఆశయాలు , ఆదర్శాలు , అత్యున్నత విలువలు ఉగ్గుపాలతో పుణికిపుచ్చుకుని స్వయం శక్తి , పట్టుదలతో ప్రముఖ వ్యాపారవేత్తగా , కల్చరల్ ,ఈశ్వరీయ ఆధ్యాత్మిక వారసునిగా ఎనలేని కీర్తి ప్రతిష్టలను కైవసమ్ చేసుకున్న సారిపల్లి కొండలరావు జీవితం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందన్నది అక్షరసత్యం . కళల కాణాచి నాటి విజయనగరం జిల్లా పార్వతీపురంలో 1941 వ సంవత్సరం జూన్ 25 న " సారిపల్లి అప్పారావు దొర , రత్నాలమ్మ " పుణ్య దంపతులకు సారిపల్లి జన్మించారు . పువ్వు పుట్టగానే పరిమళించి నట్లు అతి పిన్నవయసులో సంపద సృష్టించా లనే లక్ష్యంతో ఉన్నత చదువులు అభ్యసించి "అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా లో మరియు "ఇండియన్ ఇనిస్టిట్యూ ట్ అఫ్ మానేజ్మెంట్కలకత్తాలో శిక్షణపొంది , ఎన్నో విభిన్న పరిశ్రమలు నెలకొల్పి తిరుగులేని విజయాలు సాధించారు . దేశంలోనే ప్రతిష్టాత్మక్షమైన సీ ఎస్ ఐ ఆర్ రిసెర్చ్ అవార్డును భారత రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు . ఓంశాంతి , బ్రహ్మకుమారీస్ సంస్థలో నిత్య విద్యార్థిగా గత 38 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు . "గ్లోబల్ క్వాలిటీ అవార్డు జనీవా లోని స్విట్జర్లాండ్ లో స్వీకరించారు . ఇంతేకాకుండా పరిశోధనా రంగానికి సంబంధించి ఉత్తమ పారిశ్రామిక వేత్తగా మరోరెండు రాష్ట్రపతి అవార్డ్స్ అందుకున్నారు . ఆక్రమంలో యువ పారిశ్రామిక వేత్త హోదాలో అప్పటి భారతదేశ ప్రధానులు ' ఇందిరాగాంధి, పివి నరసింహారావు ' వంటి హేమాహేమీల అభిమానాన్ని చూరగొని గ్రానైట్ , సిలికాన్ కార్బైడ్ , ట్రాన్స్మిషన్స్ స్విచ్ గేర్స్ టెక్సటైల్స్ రంగాల్లో విశిష్టసేవలందించి , వేలాది కార్మికులకు ఉపాధి కల్పించారు. అంతేకాకుండా గోవా లో ఎస్ బీ ఐ అవార్డు అందుకున్నారుఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కాసుబ్రహ్మానందరెడ్డి , కోట్ల విజయభాస్కరరెడ్డి , డాక్టర్ మర్రిచెన్నారెడ్డి , నారా చంద్రబాబునాయుడు' వంటి ఉద్దండులకు అత్యంత సన్నిహితులుగా మెలిగారు . గత 49 సంవత్సరాలుగా ఎన్నో కల్చరల్ సంస్థలకు అండదండలందిస్తూ ముఖ్యంగా యువకళావాహిని సంస్థకు ప్రధాన పోషకులుగా ఉంటూ కొన్నివేల కార్యక్రమాలకు చేయూత నందించిన దాత శ్రీ సారిపల్లి కొండలరావు 2018 వ సంవత్సరం ఫిబ్రవరి మాసం నుండి ఇప్పటివరకు తెలంగాణ / ఆంధ్ర జానపదకళాకారులకు నెలకు 1000

### యువ కళా వాహిని

రూపాయల చొప్పున 100 మంది కళాకారులకు క్రమంతప్పకుండా అందజేస్తున్న దాత సారిపల్లి వారు . వీరుఅధ్యక్షులుగా ఉంటూ గత 29 సంవత్సరాలుగా డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ నిర్వహించడం , దీనిద్వారా ఎంతో మంది రచయితలు , దర్శకులు , నటులు అటు సినీరంగంలోను ఇటు బుల్లితెరమీద రాణించారు , ఇప్పటికీ రాణిస్తున్నారు కూడా . కరోనా కష్టకాలంలో ఎంతోమంది బీద కళాకారులకు , అర్చకులకు , హరికథకులకు , హరిదాసులకు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్న మహామనిషి సారిపల్లి కొండలరావు ఎంతో మందికి గుప్తదానాలు చేసినవీరు 'చేసిన దానధర్మాలు బయటకి చెప్పకూడదు' అంటారు . ఈ మూడు సంవత్సరాలకాలంలో యువకళా వాహిని సంస్థ ఇప్పటి వరకు 86 కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించింది అంటే దానికి కారకులు , సారిపల్లి . . వీరు 83 వసంతాలు పూర్తిచేసుకుని 84 వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా హృదయపూర్వక జన్మదిన శుభాభినందనలు , శుభాకాంక్షలు పలు కళా సంస్థలు తెలియ జేసాయి యువకళావాహిని కార్యవర్గ సభ్యులు . సారిపల్లి వారి సహస్ర పూర్ణ చంద్ర దర్శన మహోత్సవ వేడుక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 3.7.2024 సాయంత్రం 5.30 గంటలకు జరుగనుంది . ఈమేరకు .లంక లక్ష్మీనారాయణ , జి మల్లికార్జునరావు ,హమీద్ , భాగి శివశంకర శాస్త్రి , కావూరి. సత్యనారాయణ , బొప్పన నరసింహారావు (బుజ్జి) , త్యాగరాజు , శంకర్ , పి ఉమారాణి , అక్కినేని శ్రీధర్ , సంజయ్ భరద్వాజ్ , మూర్తి , డి తిరుమలేశ్వరరావు , సంధ్యావర్షిణి .ఓ ప్ర క ట న లో తెలిపారు

# తక్కువ కొలెస్ట్రాల్ నెయ్యిని వినియోగించండి

## ఐటిసి న్యూట్రిషన్ సైన్స్ విభాగ ప్రధాన అధికారి డాక్టర్ భావన శర్మ

హైదరాబాద్:- శతాబ్దాల తరబడి నెయ్యి భారతదేశవు కిచెన్స్ లో వాడుకగాఉపయోగించబడుతోందని, మధ్యస్థంగా వినియోగించినప్పుడు గొప్ప రుచి పోషకాల ప్రయోజనాలకు ఎంతగానో ప్రశంశించబడుతోందని ఈ నేపథ్యంలో తక్కువ కొలెస్ట్రాల్ కలిగిన నెయ్యిని వినియోగించాల్సిందిగా ఐటిసి లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్స్ విభాగ ప్రధాన అధికారి డాక్టర్ భావన శర్మ సూచించారు. రోటీలు నుండి పప్పులు, కూరలు వరకు పండగ మిఠాయిలైన లడ్డూలు, హల్వా వంటి వాటికి నెయ్యి ముఖ్యమైన పదార్థం అన్నారు. ఇది రోజువారీ వంటలను పండగ రోజుల్లో చేసే ఆహారాల రుచిని కూడా మెరుగుపరుస్తుందని, భారతదేశంలో నెయ్యిని దీర్ఘకాల చరిత్ర ఉండి, సాంస్కృతిక ప్రాధాన్యతను కలిగి ఉన్నప్పటికీ, దీనిలో ఉన్న అత్యధిక శాచ్యురేటెడ్ ఫ్యాట్ కొలెస్ట్రాల్ కంటెంట్ వలన ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించే కొద్దిమంది వ్యక్తులచే నెయ్యి విమర్శించబడుతోందన్నారు. కానీ కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగించే అవసరమైన పోషకాలు నెయ్యిలో ఉన్నాయని చెప్పబడిందన్నారు. నెయ్యిలో ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ సహా



అవసరమైన ఫ్యాటీ యాసిడ్స్ ఉన్నాయన్నారు. ఇవి కణజాలం పొరలు కలిసి ఉండడానికి అవసరమైనవి సంజ్ఞానాత్మక పనిని ప్రోత్సహిస్తాయన్నారు. ఈ ఫ్యాట్స్ ఇన్ఫ్లమేషన్ ను తగ్గించడంలో సహాయపడతాయని, పూర్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారు. బ్యుటిరిక్ యాసిడ్ వంటి నెయ్యి పదార్థాలు పేగుల్లో ఇమ్యూన్ కణజాలాన్ని ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయని, ఇమ్యూన్ పనిని శక్తివంతం చేస్తాయన్నారు. నెయ్యిలో ఉన్న మరొక పదార్థం, లినోలెనిక్ ఫ్యాటీ యాసిడ్ (ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్) ఇన్ఫ్లమేషన్ ను నిర్వహించడంలో సహాయపడుతుందని, తద్వారా మంచి ఆరోగ్యానికి ప్రయోజన కరమైనదన్నారు. ఆయుర్వేదంలో నెయ్యి ఎంతో ప్రాధాన్యమైన స్థానం ఉందని, స్వచ్ఛమైన మనస్సు, శరీరాలను పొందడానికి సాత్వికమైన ఆహారంగా చేర్చబడిం దన్నారు. ఆయుర్వేదం ప్రకారం, ఘీ జీర్ణకోస ఎంజైమ్స్ యొక్క స్రావాలను ప్రేరేపించడం ద్వారా ఆహారం జీర్ణమవడంలో సహాయప డుతుం దని,ఇది తరచుగా వనమూలికల మందులను అందించడానికి మాధ్యమంగా ఉపయోగించ బడుతుందన్నారు. ఇది ఓజాస్‌ను పెంచుతుందని పేరు పొందిందని, ఇది శరీరం యొక్క కీలకమైన సారాంశాన్ని సూచిస్తుంది వ్యాధులతో పోరాడటానికి శక్తి రక్షణలతో సంబంధాన్ని కలిగి ఉందన్నారు. ఘీలో ప్రధానమైన విటమిన్స్ విటమిన్స్ ఏ,డీ, కే, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఉన్నాయని, అయితే, దీని సంభావ్య ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, నెయ్యి ఇప్పటికీ శాచ్యురేటెడ్ ఫ్యాట్ కొలెస్ట్రాల్ కు ఆధారంగా నిలిచిందన్నారు. తద్వారా దీనిని రోజూ ఉపయోగించడంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, భారతదేశవు కుటుంబాలలో నెయ్యి గణనీయమైన పాత్ర ఉన్నందున, నెయ్యిని వినియోగించకుండా పూర్తిగా మానేయడం కష్టం. కాబట్టి, భాగం సైజ్ ను నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవడం రోజూ నెయ్యిని తీసుకోవడాన్ని నియంత్రించడానికి ఉన్న ఎన్నో మార్గాల్లో ఒకటన్నారు. తక్కువ కొలెస్ట్రాల్ ఉన్న నెయ్యిని వినియోగించడం వంటి ఇతర మీ కోసం మెరుగైనది ఆప్షన్ కు మారడం వంటివి అనుసరించడం దీనిని ఆనందించడానికి ఉన్న వేరొక మార్గం అని చెప్పారు. తయారీ ప్రక్రియలో తక్కువకొలెస్ట్రాల్ అధిశోషణం వంటి ఆహార టెక్నాలజీలో పురోగతితో, రుచి లేదా ప్రయోజనాల్లో ఎలాంటి రాజీ లేకుండా సంప్రదాయబద్ధమైన నెయ్యిని వినియోగించడానికి వినియోగదారులకు ఇప్పుడు ప్రత్యా మ్నాయం లభించిందన్నారు. టెక్నాలజీలో ఈ పురోగతి తయారీ దారులు నెయ్యి రుచి కోల్పోకుండా దానిలోని కొలెస్ట్రాల్ కంటెంట్ ను బాగా తగ్గించడానికి వీలు కల్పించిందన్నారు. ఈ కింది వంటి సాధారణ విధానాల్లో మధ్యస్థంగా తక్కువ కొలెస్ట్రాల్ నెయ్యిని చేర్చి దాని యొక్క గొప్ప రుచి మరియు పోషకాల ప్రయోజనాలను ఈనాడు వినియోగదారులు ఆనందిం చవచ్చునని చెప్పారు.

### లక్ష్మణ్ దాస్‌కు

# అంబేద్కర్ జాతీయ అవార్డు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మన్ దాస్ కు బహుజన సాహిత్య అకాడమీ చే అంబేద్కర్ జాతీయ అవార్డు ప్రధానం చేశారు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు, అకాడమీ పౌండర్ డాక్టర్ నల్లా రాధ కృ్ఎష్ణ గారు అందించారు. విద్యా వ్యాప్తికి,ఈచ్ వన్ టీచ్ టెన్ కార్యక్రమం,హరితహారం,పర్యావరణ పరిరక్షణ,సామాజిక అంశాలపై కృ్ఎషి చేసినందుకుగాను అవార్డు ను ప్రధానం చేశారు. అవార్డు పొందిన బన్న లక్ష్మన్ దాస్ మాజీ మంత్రివర్యులు,బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ గారు,చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి గారు లక్ష్మన్ దాస్ ను అభినందించారు. సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృ్ఎష్ణ ,బాదే వెంకటేష్,వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్మిక సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,అభినందనలు త కాసిపేట గని లో క్లర్క్ గా విధులు నిర్వహిస్తునే,సామాజిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు స్వచ్ఛంద సంస్థ పౌండర్,స్వేరోస్ రాష్ట్ర నాయకులుగా ఉన్నారు ఈ విజేత

# గ్రేస్‌ను ఆవిష్కరించిన టీటీకే ప్రెస్టీజ్



హైదరాబాద్, 25 జూన్ 2024 భారతదేశ ప్రముఖ కిచెన్ ఉపకరణాల బ్రాండ్ టీటీకే ప్రెస్టీజ్, తన తాజా మిక్సర్ గ్రైం డర్ అయిన టీటీకే ప్రెస్టీజ్ గ్రేస్ 3 జార్ మిక్సర్ గ్రైండర్ 750% మరియు ప్రెస్టీజ్ గ్రేస్ 4 జార్ మిక్సర్ గ్రైండర్ 750%ఔ%లను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. అన్ని గ్రైండింగ్, మిక్సింగ్ అవసరాలను తీర్చడానికి రూపొందించ బడిన ఈ కొత్త మిక్సర్ గ్రైండర్‌లు అత్యుత్తమ పనితీరును వినియోగదారు స్నేహపూర్వక విశిష్టతలతో మిళితం చేస్తాయి. ఈ రెండూ కూడా భారతదేశంలో అత్యంత నాణ్యతతో, సగర్వంగా రూపొందించబడ్డాయి. ఈ రెండు మోడల్స్ కూడా పటిష్ఠమైన 750%ఔ% మోటార్ అమర్చబడి అన్ని రకాల పదార్థాలకు సమర్థవం తమైన, వేగవంతమైన గ్రైండింగ్, మిక్సింగ్‌ని అందిస్తాయి. మిక్సర్ గ్రైండర్‌లు అధిక-నాణ్యత కలిగిన స్టెయి న్‌లెస్-స్టీల్ జాడీలతో వస్తాయి. ఇవి మెరుగైన సామర్థ్యం కోసం ఫ్లో బ్రేకర్‌లను కలిగి ఉంటాయి. ప్రెస్టీజ్ గ్రేస్ 3 జార్ మిర్రర్ ఫినిషింగ్‌తో మూడు దృఢమైన పాత్రలను కలిగి ఉంటుంది. ప్రెస్టీజ్ గ్రేస్ 4 జార్ మెరుగైన బహుముఖ అవసరాల కోసం అదనపు జార్‌ను అందిస్తుంది. రెండు మోడల్స్ కూడా పాలీప్రొఫైలిన్‌తో చే సిన అన్‌బ్రేకబుల్ మూతలను కలిగి ఉంటాయి. గ్రైండర్ పని చేసే సమయంలో పదార్థాలను సులభంగా జో డించడానికి వీలుగా సీ-త్రూ డోమ్ లిడ్, క్యాప్ ని కలిగి ఉంటాయి. వీటిలో ఉండే జ్యూసర్ జార్ ఇబ్బంది లేని జ్యూసింగ్ కోసం ఓ సీవ్ (ఫిల్టర్) తో వస్తుంది. ఇది తాజా, ఆరోగ్య కరమైన రసాలను తీయడానికి సరైనది. మోటారు దీర్ఘకాల మన్నికను అందించడానికి వీలుగా, రెండు మోడల్స్ కూడా ఓవర్ లోడ్ రక్షణతో అమర్చబడి ఉంటాయి. తన ఉత్పత్తుల నాణ్యతకు పేరొందిన ప్రెస్టీజ్ ఈ మోటార్‌పై 5 ఏళ్ల వారంటీని, ఉత్పత్తిపై 2 ఏళ్ల వారంటీని అందిస్తోంది. ధర విషయానికి వస్తే, ప్రెస్టీజ్ గ్రేస్ 3జార్ మిక్సర్ గ్రైండర్ 750%ఔ% రూ.4,795, పరిచయ ధర రూ.3,355. ప్రెస్టీజ్ గ్రేస్ 4జార్ మిక్సర్ గ్రైండర్ 750%ఔ% ఎమ్మార్పీ రూ.5,695, పరిచయ ధర రూ. 3,985. టిటికె ప్రెస్టీజ్ గురించి (%ష్ట్రజూం://ంష్ట్రశీజుశ్.ెజూతీవర్ఆస్త్రవ.ఆశీఎ/) %టిటికె ప్రెస్టీజ్ లిమిటెడ్ అనేది టీటీకే గ్రూప్ లో భాగం. గత ఆరు దశాబ్దాలుగా టిటికె ప్రెస్టీజ్ లిమిటెడ్ భారతదేశ అతిపెద్ద వంటింటి ఉపకరణాల కంపెనీగా ఎదిగింది. గృహిణుల అవసరాలను తీరుస్తోంది. ప్రెస్టీజ్ బ్రాండ్ ప్రతీ ఉత్పాదన కూడా లక్షలాది ఇళ్లలో మొదటి ఎంపికగా ఉంటోంది. ఈ సంస్థ యూకేకు చెందిన హార్వుడ్ హోమ్ వేర్స్ ను కొనుగోలు చేసింది మరియు 2017 ఆగస్టులో భారతదేశంలో జడ్జ్ బ్రాండ్ ను ఆవిష్కరించింది.

# ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి రోగులకు నాణ్యమైన భోజనంను అందించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి వైద్యులను సూచించారు. మంగళవారం హైదరాబాద్ నగరంలోని అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను, ఓ.పి., ల్యాబ్,ఐ.సి. యు.యూనిట్, మెటర్నిటీ,భోజనశాల వార్డులను, టాయిలెట్, ఆక్సిజన్ యూనిట్, క్యాంటీన్‌లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రోగులతో,బాలింతలతో స్వయంగా ముచ్చటించి, వారి బాగోగులు,ఆసుపత్రి డాక్టర్ల సిబ్బందిద్వారా లభిస్తున్న వైద్య సేవల గురించి అడిగితెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డెలివరీస్ మరిన్ని పెరిగేలా వైద్యులు తగిన చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యశ్రీ సేవలను నమోదు చేయాలని, ఆరోగ్యశ్రీ కిట్‌లను అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి ఆవరణ, భోజనశాల,టాయిలెట్స్‌లను పరిశుభ్రంగా ఉంచాలని,రోగులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా మెరుగైన వైద్య సేవలను రోగులకు అందించాలన్నారు. ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలని,ఆసుపత్రి పని వేళల్లో వైద్యులు,సిబ్బంది సకాలంలో వచ్చేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డా. సునీత,డి.ఎం. అండ్ హెచ్.ఓ. అధికారి డా. జె. వెంకటి,ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా. రౌఫ్,సివిల్ సర్జన్ డా. దశరథ్,డా. మహేష్‌తోపాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

## మాజీ ఎంపీ, మంత్రి వడ్డే శోభనాధీశ్వరరావు డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతుల మద్దతు ధర బిల్లుకు పార్లమెంట్లో చట్టబద్ధత తేవాలని మాజీ ఎంపీ, మంత్రి వడ్డే శోభనాధీశ్వరరావు బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంయుక్త కిసాన్ మోర్చా ప్రతినిధులు వీసా కిరణ్ కుమార్ ,జే సాగర్, మురళీధర్ రెడ్డి ,కన్నెగంటి రవి, మండల వెంకన్న, జక్కుల వెంకటేశ్వర్లు లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించి, కొనుగోలు గ్యారంటీ చేయాలని కోరారు. వాస్తవ సాగుదారులకు రుణమాఫీ చేయాలని, రైతులకు వడ్డీ లేని రుణాలు అందించాలని, కౌలు రైతులను గుర్తించాలని ప్రధాని మోడీ కి విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ శక్తులకు 16 లక్షల కోట్ల రుణమాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం, రైతు రుణాలను మాఫీ చేయలేకపోవడం బాధాకరమని వాపోయారు. వచ్చే జులై 10న ఢిల్లీలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. దీనిలో దేశవ్యాప్తంగా ఉన్న రైతు సంఘాల నేతలు పాల్గొని భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తారని స్పష్టం చేశారు.

# కేంద్ర మంత్రులను సన్మానించిన రవికుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బీజేపీ నేతలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కేంద్ర మంత్రులుగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్రానికి చెందిన సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి (కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ), కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ (కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి) అదేవిదంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డి.కే అరుణ ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ ఢిల్లీలోని వారి నివాసంలో ప్రత్యక్షంగా కలిసి శాలువతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు మాట్లాడుతూ..ఢిల్లీలో బీజేపీ ఎంపీ అభ్యర్థులను కలువడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గం అభివృాఎద్ధికి తమ వంతు కృాఎషి ఉంటుందని తెలిపారని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివృాఎద్ధిలో కూడ బిజెపి మరింత బలపడడానికి కృాఎషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృాఎష్ణ యాదవ్, శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ నిధుల కోసం దరఖాస్తు చేసుకోండి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బోనాలకు సంబంధించిన నిధుల కేటాయింపు కోసం నిర్వహణ కమిటీలు హబ్సి గూడ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో అప్లికేషన్ పత్రాలు దేవాలయ కార్యనిర్వహణాధికారి కి అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల దరఖాస్తు చేసుకోవాలి అని ఆయన అన్నారు ఆశాడ బోనాల ఉత్సవాల కు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

# ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల మందులను పేషంట్‌లకు అందుబాటులో ఉంచాలి
- నాంపల్లి ఏరియా ఆసుపత్రిలో సర్వే నిర్వహించిన ఏఐవైఎఫ్ ప్రతినిధి బృందం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులను పేషంట్ లకు అందుబాటులో ఉంచాలని,కొరతగా ఉన్న డాక్టర్లు,నర్సులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ఏరియా ఆసుపత్రిని ఏఐవైఎఫ్ ప్రతినిధి బృందం పలు అంశాలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం పట్ల రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అన్నిరకాల డయాగ్నోసిస్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు . ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలను బాధ్యతతో అందించాలని డిమాండ్ చేశారు. నాంపల్లి ఏరియా ఆసుపత్రిలో గత ఐదు రోజులుగా రక్త పరీక్ష సేవలు ఆన్లైన్ ఎర్రర్ కారణంగా అందుబాటులో లేవని,దీని వలన పేషంట్ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. సదరు ఆసుపత్రిలో మందుల కొరత ఉందని,మరుగుదొడ్లు సౌకర్యంగా లేవని, మరుగు దొడ్లకు సూచిక బోర్డ్ లేవు, ఆసుపత్రి ఔట్ పేషెంట్ వార్డ్ పై కప్పు పెచ్చులు పడిపోతున్నాయి, సత్వరమే మరమ్మతులు చేయాలలి, నూతన భవనాన్ని నిర్మించాలి, బాలింతలకు గత ప్రభుత్వం లో ఇచ్చిన కిట్లను ఇవ్వడం లేదన్నారు. ఆ కిట్లను మరల పునరుద్ధరణ చేసి అందరికీ ఇవ్వాలని కోరారు .ఆసుపత్రిలో సిటీ స్కాన్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రంగా చెత్తా చెదారాలతో ఉన్నదని సర్వేలో పొందుపరిచామని వారు తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సెక్యూరిటీ ఏజెన్సీ ఏగిల్ గ్రూప్ సిబ్బందికి మూడు నెలలుగా జీత భత్యాలు చెల్లించలేదని చెప్పారు. సర్వే అనంతరం



ఏఐవై ఎఫ్ ప్రితినిధి బృందం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీదేవి కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్ ,బాలు ,విజయ్ ,వంశి, సీనియర్ కార్మిక నేత చెట్టుకింద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# అండర్ పాస్ నిర్మాణం వద్దు - ఫ్లై ఓవర్ నిర్మాణమే కావాలి

## ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు అధికారులు చేపట్టవద్దు

## కార్పోరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, బిజెపి నాయకులు సామ రంగారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవిజయవాడ జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా ప్రజలకు ఇబ్బందులు కలుగచేసేటటువంటి పనులు రోడ్డు భవనాల శాఖ అధికారులు చేపట్టవద్దని జిహెచ్ఎంసి కార్పోరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అద్యక్షులు సామ రంగారెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం వనస్థలిపురం పనామా చౌరస్తావద్ద నిర్మిస్తున్న అండర్ పాస్ పనులను వెంటనే నిలిపి వేసి ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్లాని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కార్పోరేటర్లు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ పాస్ నిర్మించడం వల్ల రోడ్డు ఇరువైపులా ఉన్న కమర్షియల్ షాప్స్ వారికి వ్యాపారం తగ్గిపోతుందని, అంతేకాకుండా పరిసర ప్రాంత కాలనీల వాసులకు కూడా పలు సమస్యలు ఏర్పడతాయని అందుకోసం అండర్ పాస్‌లకు బదులుగా ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టాలని వారు తెలిపారు. పనామా వద్దే కాకుండా హయత్‌నగర్ చౌరస్తా వద్ద కూడా అండర్ పాస్ నిర్మాణం ఉందని, హయత్‌నగర్ చౌరస్తా వద్ద ఎట్టి పరిస్తితుల్లో అండర్ పాస్ నిర్మాణం చేపట్టనీయమని, అందుకోసం పిల్లర్‌లతో కూడిన ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అండర్ పాస్ నిర్మించడం వలన మన్సూరాబాద్, సహారా రోడ్డు మార్గంలో ఉన్నటువంటి కాలనీలకు కనెక్టివిటీ రోడ్డు లేక పోతె ప్రయాణాలకు ప్రజలు ఇబ్బందులు పడతారని, సుష్మ చౌరస్తా వద్ద కచ్చితంగా వాహనాలకు యుటర్న్ పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ప్రేమ్ మహేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కొత్త రవీందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, తడకమళ్ల విజయ్‌కుమార్, నూతి శ్రీనివాస్, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి ఒక గుణపాఠం అయితే తిరస్కారం శిక్ష లాంటిది

## గెలుపు తృప్తినిస్తుంది ▶▶ సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, సమాజిక వేత్త కృష్ణాదిశేషు పెంటపాటి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఈ మధ్య కాలంలో తెలుగు రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆలోచనలకు, అంచనాలకు భిన్నంగా ఫలితాలు రావడంతో ఎన్నికల తరువాత వ్యూహకర్తలకు అధికార పార్టీలో పాటు ప్రతి పక్ష నాయకులకు సైతం దిమ్మతిరిగి తలలు పట్టుకునేలా ఫలితాలు రావడం తెలుగు ప్రజలకే కాకుండా యావత్తు దేశ ప్రజలను ఆశ్చర్యపరచింది. మేధావులు సైతం తను ఆపారమైన అనుభవం ముందు చూపు ఎందుకు పనికి రాలేదని చెప్పకతప్పదు. కొందరు విశ్లేషకులు అతిగా టి.వి డిబేట్లలో యూ ట్యూబ్ లలో పత్రికలలో అధికార పార్టీ వారిని తృప్తి పరచడానికి తిక్క తిక్క కథనాలు రాసి విశ్లేషణలు చేసి ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కనుమరుగయ్యారు. బాదాకరమైన విశేషం ఏంటంటే కొందరి విశ్లేషణలు టి.విలు చూస్తున్న వారికి వెగటు పుట్టేలా చేసే వారు. అయితే ఎన్నికల ముందు ఉన్న మన రెండు తెలుగు రాష్ట్రాల అధికారంలో ఉన్న అధికార పార్టీలు కాస్తంత తేడాతో ఓటమి పాలై దరిదాపుగా ఆ రెండు అధికార పార్టీలు తిరిగి కోలు కోలేని విధంగా చతికిల పడ్డాయనడంలో ఎటువంటి సందేహం లేదు. అదే సమయంలో కాస్త వివరంగా చూస్తే ఒక పార్టీ ఓటమి చెందితే మరో పార్టీ తిరస్కారానికి గురయ్యాయి. నిజానికి ఓటమి తిరస్కారాలు ఒకేలా కనిపిస్తున్నా ఒకేలాంటి ఫలితం వచ్చినా తేడామాత్రం చాలా ఉంది. ఎన్నికల ముందు అధికారంలో ఉన్న ఆ పార్టీలు తెలంగాణలో ప్తరిపక్షం హోదా దక్కించుకుంటే ఆంధ్రప్రదేశ్లో మాత్రం కనీసం ప్రతి పక్ష హోదా కూడా పొందడానికి దగ్గరలో కూడా లేకపోవడం విస్మయం కలిగిస్తుంది. అధికారం కోల్పోయిన రెండు పార్టీల అధ్యక్షులకు దగ్గర పోలికలు ఉన్నాయనిపిస్తుంది. అధికార దర్పం, గర్వం విపరీతంగా అప్పులు చేయడం, మొండితనం, మాట్లాడేభాష కొన్ని సార్లు లాలనగాను, మరొకొన్ని సార్లు పదునైన మాటలతో ప్రజలకు చేరువుగాను ప్రతిపక్షాల వారిని భయభ్రాంతులకు గురి చేసేవిగా ఉండేవి. ప్రతి పక్ష పార్టీ అధ్యక్షులను సైతం తమను ఎదిరించిన వారెవరైనా తమకు అనుకూలంగా మార్చుకోవడంలో సిద్ద హస్తులు. చేసే పనులు, ఇచ్చే పథకాలు చెప్పడానికి అర్హులకు అని చెప్పినా ఒక వర్గం వారికే ఇవ్వడం లాంటివి కొన్ని పోలికలు భవిష్యత్తులో తమకు ఎదురు లేదు, రాకూడదు ఉండబోదు అన్న భావన బలంగాకలిగి ఉండం పెద్ద నమ్మకం తెలంగాణలో అప్పటి అధికార పార్టీ ఓటమిపాలై అధికారానికి దరిదాపుల్లో వచ్చే అవకాశాలు సన్నగిల్లితే ఆంధ్రలో అప్పటి అధికార పార్టీ ప్రజల తిరస్కరణతో కనుచూపు మేరలో అధికారంలోకి వచ్చే అవకాశబూలు లేవనే చెప్పొచ్చు. ఇది ఒక రకంగా శిక్ష లాంటిదే. కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వానికి దేశ రాజధానిలో పెద్ద పార్టీ మద్దతు ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తుంది. ఇరు రాష్ట్రాల అధికార పార్టీలకు చెందిన వారు గత ప్రభుత్వం పెట్టిన మర్చిపోలేని బాధలు, కష్టాలు, నష్టాలు అలానే వారి అనుభవం ముందు చూపు ఒక్కరికి ఒక్కరు సహకరించుకుంటూ ప్రజలకు చేరువకావడానికి వారి మనస్సులో సుస్థిర స్థానం పొందడానికి శ్రమ పట్టుదల తపన ధృఢసంకల్పం ప్రణాళికలు ముందు చూపు కలిగి ఉండడం చేసుకోదగ్గ సుగుణాలు. కేంద్రంలో విశ్వసనీయత కల్గిన కొన్ని పార్టీల కూటమితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలగడం గెలుపు కింద లెక్క. కొందరి అభిప్రాయాల ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్ద పార్టీకి కాస్తంత ఇబ్బందులు రావచ్చు అన్న అభిప్రాయం ఉన్నా వాస్తవానికి పూర్తి మెజారిటీ రాకపోవడం ఒక వరంగా చూడాలి. గతంలో ఏది చేసినా ఇతర పార్టీల నుంచి వచ్చే విమర్శలకు ఆ పెద్ద పార్టీనే జవాబు దారి అయ్యేది. ఇపుడలాకాకుండా బలం పెరిగింది. ప్రభుత్వంలో ఉన్న కూటమి పార్టీలన్నీ బాధ్యత తీసుకుంటాయి. తద్వారా ముఖ్యమైన పార్టీకి పెద్దగా సపోర్ట్ వస్తుంది. వాస్తవానికి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి దేశానికి, దేశ ప్రజలకు ఏమి చెయ్యాలో ఒక బలీయమైన దీర్ఘకాలిక ప్రణాళికలు వేసుకున్నారు. వాటిని ప్రశ్నించి ఆపే ప్రయత్నాలు కూటమిలో ఉన్న ఇతర పార్టీలుపెద్దగా అభ్యంతరం పెట్టకపోగా అన్ని విధాలా చేయూతనిస్తాయి. ప్రజలు తెలివైన వారు అపుడపుడు మోసిపోయినా సరియైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోగలరని గత ఎన్నికలలో ఓటమి ఒక గుణ పాఠం అయితే తిరస్కారం శిక్ష లాంటిది, గెలుపు తృప్తి నిస్తుంది అంటు సామాజిక వేత్త కృష్ణాదిశేషు పెంటపాటి జరిగిన ఎన్నికలపై తనదైన శైలిలో విశ్లేషించారు.

# మూడు సంవత్సరాల పేరెంట్హుడ్ విజయాన్ని జరువుకున్న అపోలో ఫెర్టిలిటీ

హైదరాబాద్ మేజర్ న్యూస్ : తల్లి గర్భం లో తొలి గుండె చప్పుడు నుండి నవలోకం లో అడుగు పెట్టిన వేళ నవజాత శిశువు యొక్క ఆనందకరమైన ఏడువు వరకు, హైదరాబాద్లోని అసంఖ్యాక జంటలకు ఆశాజ్యోతి గా అపోలో ఫెర్టిలిటీ – బంజారాహిల్స్ నిలుస్తుంది. మాతృాఎత్వవు కలలను వాస్తవంగా మారుస్తూ, హైదరాబాద్లోని ఈ ప్రీమియర్ ఫెర్టిలిటీ సెంటర్ తమ 3వ వార్షికోత్సవాన్ని జూన్ 22న సగర్వంగా జరువుకుంది. ఈ ముఖ్యమైన మైలురాయిని పురస్కరించుకుని, అపోలో ఫెర్టిలిటీ – బంజారా హిల్స్ , తమ బంజారాహిల్స్ యూనిట్లో అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహించింది. పేషంట్లతో పాటుగా వైద్యులు సైతంఈ ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వినోద కార్యకలాపాలు , ఆటలు , కేక్–కటింగ్ వేడుకలు మరియు ఆకర్షణీయమైన బహుమతులతో ఉత్తేజకరమైన పోటీలు జరిగాయి.జంటలకు తమ మాతృాఎత్వవు ప్రయాణం గురించి పూర్తి పరిజ్ఞానంతో తగిన సాధికారత కల్పించేందుకు రూపొందించబడిన ప్రత్యేక స్క్రీనింగ్ ప్యాకేజీ స్కోర్ఓవర్ ఇన్ఫెర్టిలిటీని పరిచయం చేస్తోంది. ఈ సమగ్రమైన ప్యాకేజీ దంపతులు జీవితంలోని ఈ ముఖ్యమైన దశను ప్రారంభించడానికి ముందు మాతృాఎత్వంతో ముడిపడి ఉన్న సమస్యలు , సవాళ్లు, హెచ్చు తగ్గులు మరియు బాధ్యతలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది. జంటలు ఒకే బిడ్డ తో న్యూక్లియర్ కుటుంబాన్ని ఎంచుకున్నప్పటికీ భవిష్యత్తులో రెండవ బిడ్డను కనాలనుకుంటే , నౌ ఫర్ ఫ్యూచర్ అవకాశం తో తల్లి తమ అండాలను ఫ్రీజింగ్ చేసుకోవడానికి అనుమతిస్తుంది. ఈ ఎంపిక తగిన సౌకర్యం మరియు మనశ్శాంతిని అందిస్తుంది, వయస్సు–సంబంధిత సంతానోత్పత్తి సవాళ్ల గురించి ఆందోళన లేకుండా జంటలు భవిష్యత్తు కోసం ప్లాన్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.హైదరాబాద్లోని బంజారాహిల్స్లోని అపోలో ఫెర్టిలిటీ లో , ఫెర్టిలిటీ, ఐవిఎఫ్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సునీత ఇలినాని మాట్లాడుతూ, అపోలో ఫెర్టిలిటీ వద్ద మా లక్ష్యం , మాతృాఎత్వం వైపు వారి ప్రయాణంలో ప్రేమ తో , నైపుణ్యం కలిగిన డాక్టర్ల ద్వారా వినూత్నమైన పరిష్కారాలను అందించడం .



కుటుంబాలు తమ కలలను సాకారం చేసుకునేందుకు సహాయ పడటంలో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకోవటాన్ని వేడుక చేసుకుంటున్న వేళ , మేము వ్యక్తిగతీకరించిన సంరక్షణ మరియు అధునాతన సంతానోత్పత్తి చికిత్సలను అందించడానికి కట్టుబడి ఉన్నాము. మా ప్రత్యేకమైన స్క్రీనింగ్ ప్యాకేజీలు మరియు 'నౌ ఫర్ ఫ్యూచర్' ఎంపికలు ప్రతి దశలోనూ జంటలకు మద్దతు ఇవ్వాలనే మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి, వారి సంతానోత్పత్తి ఆరోగ్యం గురించి వారు సరైన ఎంపికలు చేసుకుంటారని నిర్ధారిస్తాయి అని అన్నారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్లోని అపోలో ఫెర్టిలిటీ లో ఫెర్టిలిటీఐవిఎఫ్ , సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ (కల్నల్) సందీప్ కరుణాకరన్ మాట్లాడుతూ, తన అధునాతన సంతానోత్పత్తి చికిత్సలు మరియు వ్యక్తిగతీకరించిన సంరక్షణ ద్వారా అత్యుత్తమతను అపోలో ఫెర్టిలిటీ ప్రదర్శిస్తూనే ఉంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం కలిగిన సంతానోత్పత్తి నిపుణుల బృందంతో, మా రోగులకు ప్రేమతో కూడిన చికిత్సను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

# ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజలు తన దృాఎష్టికి తీసుకువచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం శక్తివంచన లేకుండా కృాఎషి చేస్తున్నానని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజలు తన దృాఎష్టికి తీసుకువచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం శక్తివంచన లేకుండా కృాఎషి చేస్తున్నానని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కోసం అనుబంధ సంస్థ ఏర్పాటు

Standard Capital Markets Limited

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉన్న స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, స్టాండర్డ్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ లిమిటెడ్ పేరుతో అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఇన్సూరెన్స్ (బ్రోకర్స్) రెగ్యులేషన్స్, 2018 కింద డైరెక్ట్ బ్రోకర్గా వ్యవహరించడానికి.ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా యొక్క ఇప్పటికే తీసుకోబడింది మరియు ఇప్పుడు కంపెనీ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా యొక్క బీమా బ్రోకింగ్ లైసెన్స్ తీసుకోవడానికి కూడా దరఖాస్తు చేస్తుంది.ఇంతకుముందు, ఉన్నత విద్యను అభ్యసించే వ్యక్తులకు విద్యా రుణాలను అందించడానికి ప్రముఖ ఫిన్టెక్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ సహకారం విద్యార్థులకు విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మరియు వారి విద్యాపరమైన లక్ష్యాలను సాధించడానికి వారిని శక్తివంతం చేయడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పోటీ రుణ ఎంపికలను అందించడానికి ఫిన్టెక్ కంపెనీ యొక్క వినూత్న ప్లాట్ఫారమ్ మరియు స్టూడెంట్ ఫైనాన్సింగ్లో నైపుణ్యాన్ని పొందుతుంది. ఈ రుణాలు ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు మరియు ఇతర విద్యా ఖర్చులను కవర్ చేస్తాయి, ఆర్థిక పరిమితులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుకోవడానికి ఆటంకం కలిగించవని నిర్ధారిస్తుంది.స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉంది. ప్రతి క్లయింట్ యొక్క ప్రత్యేకతను ఆలింగనం చేసుకుంటూ, వ్యక్తిగతీకరించిన, వృాఎత్తిపరమైన సేవలను అందించడానికి కంపెనీ స్థిరంగా కృాఎషి చేస్తుంది. ప్రతి పరస్పర చర్యలో చైతన్యాన్ని వెదజల్లుతూ అత్యుత్తమ వృాఎత్తిపరమైన నిబంధనలు మరియు అభ్యాసాలకు కఠినంగా కట్టుబడి, ప్రతి క్లయింట్కు ఇది అచంచలమైన నిబద్ధతను సమర్థిస్తుంది. కంపెనీ విభిన్న శ్రేణి వ్యక్తిగత రుణాలను అందిస్తుంది, ఇది పోటీతత్వాన్ని మాత్రమే కాకుండా సౌకర్యవంతమైన రీపేమెంట్ నిబంధనలను కూడా అందిస్తుంది. వారి మద్దతుతో, ఖాతాదారులు తమ లక్ష్యాలను గందరగోళం లేదా ఆందోళన లేకుండా నమ్మకంగా కొనసాగించగలరు. ఆర్థిక సహాయాన్ని కోరుకునే వ్యాపారాల కోసం, కంపెనీ సౌకర్యవంతమైన ఓవర్డ్రాఫ్ట్ ఎంపికలతో వ్యాపార రుణాలను పొడిగిస్తుంది.



కాప్రా, మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ జమ్మిగడ్డలోని న్యూ విరాట్ నగర్ లో మంగళవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటించారు .ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ లైట్స్, మాన్ హోల్ కవర్స్ డ్యామేజ్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించారు.ముఖ్యంగా న్యూ విరాట్ నగర్ కాలనీలో మంచినీరు ప్రెషర్ రావట్లేదని కాలనీ వాసులు తెలియజేయడంతో కార్పొరేటర్ వాటర్ వర్క్స్ ఏఈ తో మాట్లాడి ఆ సమస్యను తొందరగా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాగిళ్ల బాల్ రెడ్డి ,శ్రీకాంత్ యాదవ్ ,వెంకటరెడ్డి కాలనీ ప్రెసిడెంట్ సుధీర్ కుమార్ ,వెంకటేష్,శివమ,కృాఎష్ణరెడ్డి,రాజు,సత్యనారాయణ,అశోక్ తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసికి సంబంధించిన ఆస్తులను డిజిటలైజేషన్ చేయాలి

## జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి కి సంబంధించిన ఆస్తులను డిజిటలైజేషన్ చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను అదేశించారు. మంగళవారం మేయర్ ఛాంబర్ లో ఎస్టేట్ అదనపు కమిషనర్ లతో కలిసి మేయర్ సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి ఆస్తుల ద్వారా ఆదాయ వనరులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి కి సంబంధించిన ఓపెన్ స్థలాలు, ఎన్ని ఉన్నాయి, అవి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆస్తులను కేటగిరి గా చేసి వాటి వివరాలు అందజేయాలని కోరారు. నెలసరి కిరాయి సక్రమంగా వసూలు అవుతున్నాయా, లీజ్ పీరియడ్ ముగింపు అయినట్లు ముందస్తుగా సంకేతాలు వచ్చే విధంగా ఆన్ లైన్ లో సరి చేయాలన్నారు. కమ్యూనిటీ భవన్ లు ఎన్ని ఉన్నాయి. వాటిని దేనికోసం ఉపయోగిస్తున్నారో వివరాలను పూర్తి నివేదిక ఇవ్వాలని అన్నారు. మోడల్ మార్కెట్, మున్సిపల్ మార్కెట్ గదుల వివరాలు, వినియోగిస్తున్న వాటి వివరాలు అందజేయాలి ఆమె అధికారులను అదేశించారు. జిహెచ్ఎంసి కి సంబంధించిన వివిధ రకాల ఆస్తుల వివరాలన్నింటినీ సమగ్ర డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. లీజు వివరాలు, ఆస్తుల వివరాలు అన్నింటినీ సిద్ధం చేసుకొని మరొక సారి జరిగే సమావేశం వరకు పూర్తి నివేదిక తో హాజరు కావలెనని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ కె.శ్రీవాత్సవ, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సమస్యల పరిష్కారానికి చొరవ

## మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 25) : నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్‌ను ఆర్పీలు, డ్వాక్రా గ్రూపు మహిళలు, డ్వాక్రా గ్రూపు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను మున్సిపల్ చైర్మెన్‌కు వివరించారు. అనంతరం భవనంపై చర్చించారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మెన్‌ను డ్వాక్రా మహిళలు సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో డ్వాక్రా మహిళల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 31వ డివిజన్లో డ్రైనేజీ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 25): 31వ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 డివిజన్ రాఘవేంద్ర కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి మంగళవారం నాడు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... డ్రైనేజీ పూర్తిగా నిండడంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసిన వెంబడి పారిశుధ్య కార్మికులతో త్వరగతిగా పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ శేషిరెడ్డి పన్నాల రాజేందర్రెడ్డి కాలనీ అధ్యక్షులు నరసింగ్ రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై నేడు పాఠశాలల బంద్

### – ఏబివిపి ఆమనగల్లు నగర కార్యదర్శి పురుగుల శివ




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 25): విద్యాసంవత్సరం ఆరంభమై 20రోజులు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత మూలంగా ప్రభుత్వ పాఠశాలల్లో నేటికి అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఇబ్బందులు అవస్థలు పడుతున్నట్లు అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆమనగల్లు నగర కార్యదర్శి పురుగుల శివ ఆరోపించారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 26న ఏబివిపి రాష్ట్ర కమిటి పిలుపుమేరకు పాఠశాలల బంద్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్, రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, స్థానిక నాయకులతో కలిసి శివ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థుల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లలో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని, ప్రైవేట్ స్కూళ్లలో బుక్స్, యూనిఫారాల అమ్మకాలపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతంగావించి ఖాళీగా వున్న డిఈఓ, ఎంఈఓ పోస్టులను ప్రభుత్వం తక్షణమే భర్తీచేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈనెల 26న చేపట్టే పాఠశాలల బంద్ కార్యక్రమానికి విద్యార్థులంతా సహకరించి బంద్‌లో భాగస్తులు కావాలని శివ కోరారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు గోపి,గిరి, నరేష్,, ఎడవెల్లి, అభి, కాసోజు శివ చారి, నేనావత్ సుమన్ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్లకు కృతజ్ఞతలు తెలిపిన 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నవీన్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 25) : ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 18 వ వార్డులో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నిధులను మంజూరు చేసిన కార్పోరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్‌లకు 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నవీన్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. నూతనంగా కార్పోరేషన్ మేయర్‌గా ఎన్నికైన మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ 18 వ వార్డుకు ప్రత్యేకంగా నిధులను కేటాయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గత పార్లమెంట్ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఒక ఓంనగర్‌కాలనీకే రూ. 1.50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని, దీంతో పాటు ఎర్రకుంట చెరువు అభివృద్ధికి రూ. 50 లక్షల నిధులను మంజూరు చేశారని వెల్లడించారు. ఎన్నో సంవత్సరాల నుంచి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఎర్రకుంట చెరువును మొట్టమొదటి సారిగా ఈ నిధులు కేటాయించడం వల్ల చెరువు సుందరీకరణ చెందుతుందని అన్నారు. ఇలా తమ వార్డుకు కార్పోరేషన్‌లోనే అత్యధిక నిధులను కేటాయించడం వల్ల తమ వార్డు ప్రజల తరపున మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నాటుసారా తరలిస్తున్న ఒకరి అరెస్ట్

## – 6లీటర్ల నాటుసారా స్వాధీనం



ఆమనగల్లు/ మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 25) ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలో నాటుసారా కట్టడికి పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నాటుసారాను అరికట్టే చర్యల్లో భాగంగా మంగళవారం మాడ్గుల మండలం ఇర్విన్ – చారకొండ రహదారిలో అనుమానస్పద వాహనాలను తనిఖీ చేస్తుండగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి తనబైక్‌పై 6లీటర్ల నాటుసారాను తరలిస్తుండడంతో అతన్ని అధుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సి.ఐ తెలిపారు. అదే విధంగా వివిధ కేసుల్లో పట్టుబడ్డ 5మందిని మాడ్గుల త హసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని, అదే విధంగా తలకొండపల్లి మండలంలో ఒకరు, కడ్తాల్ మండలంలో 5మందిని మొత్తంగా 11మందిని ఆయా మండలాల తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేసినట్లు యన వెల్లడించారు. ఈ సందర్భంగా సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటుసారా, స్పటిక, బెల్లంతో పాటు గంజాయి విక్రయించినా, నిల్వవుంచినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# తండ్రి కొడుకులు అదృశ్యం

**★భర్త బాబు కనిపించడం లేదు సమాచారం ఇవ్వండి : భార్య( శిరీష)**



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 25): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ ఎన్ రెడ్డి నగర్ టీ కే ఆర్ కళాశాల సరూర్నగర్ చెందిన సహిత్రామనీ నాగరాజు తండ్రి కొండయ్య( 32) గల వ్యక్తి అతని కుమారుని రితీష్ ను తీసుకొని 22వ తేదీ రోజు రాత్రి 10 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి అదృశ్యమైనాడు. చుట్టుపక్కల వెతికిన అతని ఆచూకీ లభించలేదని నాగరాజు భార్య శిరీష ఫిర్యాదు మేరకు మీర్పేట్ పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



తప్పిపోయిన వ్యక్తి గురించి అతని కుమారుడి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వాలని మీర్పేట్ పోలీసులు తెలిపారు.

## ఢిల్లీలో కె.వి.ఆర్‌ను కలిసి అభినందనలు తెలిపిన అందేల



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 25): మంగళవారం నాడు పార్లమెంట్ సభ్యుడిగా ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఢిల్లీలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన బిజెపి శ్రేణులు. వారిలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తోపాటు పలువురు నాయకులు పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# ఒక వ్యక్తి అదృశ్యం



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 25): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందనవనం సరూర్నగర్ కాలనీకి చెందిన ఎం డి అమర్ తండ్రి యాసిన్ వయస్సు (30) గల వ్యక్తి 16వ తేదీ నుండి తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా అదృశ్యమయ్యాడని చుట్టుపక్కల వెతికిన అతని ఆచూకీ ఇంతవరకు లభించలేదని అమర్ భార్య బేగం ఫిర్యాదు మేరకు మీర్పేట్ పోలీస్ స్టేషన్ వారి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తప్పిపోయిన వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.